# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


విజయవాడ,
తేది : 12 జూన్, 2020.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం :** **ప్రైవేట్ స్కూళ్ళలో టీచర్స్, ఇతర సిబ్బందికి కరోనా కాలంలో సహాయంతోపాటు లాక్‌డౌన్ కాలానికి వేతనాలు ఇప్పించే చర్యల నిమిత్తం......**

**ఆర్యా!**

ప్రపంచ మహమ్మారి కరోనా వైరస్ కారణంగా గత మార్చి 23 వ తేదీ నుండి దేశమంతా లాక్ డౌన్ అమలయ్యింది. మార్చి, ఏప్రిల్, మే మూడు మాసాలు పూర్తిగానూ కొన్ని సడలింపులతో జూన్‌లో కూడా అదే పరిస్థితి కొనసాగుతున్నది. కరోనా కేసులు రాష్ట్రంలో పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బడ్జెట్ స్కూళ్ళు, విద్యా సంస్థల్లో పనిచేసే టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్ కుటుంబాలు గడవడం కష్టంగా వుంది. ఈ తరుణంలో బడ్జెట్ స్కూళ్ళలో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను ఆదుకోవాలి.

ఈ ప్రయివేటు స్కూళ్ళలో కార్పొరేట్ యాజమాన్యాలు పూర్తిగా ఫీజులన్నీ వసూలు చేశాయి. లాక్‌డౌన్ ఆధారం చేసుకొని వేతనాలు చెల్లించలేదు. బడ్జెట్ స్కూళ్ళలో వృత్తిదారులు, ఇతరులకు అందించినట్లుగానే టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌కి కూడా రూ.10వేలు చొప్పున లాక్‌డౌన్ కాలానికి ప్రభుత్వ సహాయం అందించాలి. కార్పొరేట్ స్కూళ్ళలో లాక్‌డౌన్ కాలంలో వేతనాలు విధిగా చెల్లించేటట్లు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. రాష్ట్రంలో బడ్జెట్ స్కూళ్ళు అన్నింట్లో కలిపి సుమారు 3.5 లక్షల మంది ఉపాధి పొందుతున్నారు. ప్రభుత్వం ఈ చిరుద్యోగులకు న్యాయం జరిగేలా వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతున్నాం.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి